ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 23.03.2026 సమయం : 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. స్వాతంత్ర్య సమరయోధులు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ అమరత్వ దినం సందర్భంగా పార్లమెంటు ఉభయ సభలు ఈరోజు వారికి నివాళి అర్పించాయి.
2. జల జీవన మిషన్ కింద ఇంత వరకు 16 కోట్లకు పైగా ఇళ్ళకు నల్లా సౌకర్యం కల్పించినట్లు ప్రభుత్వం తెలియచేసింది.
3. అస్సాం, కేరళ, పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికలకు నామినేషన్ పత్రాల దాఖలు ఈ సాయంత్రంతో ముగియనుంది.
4. ఈ రోజు ప్రపంచ వాతావరణ దినోత్సవం జరుపుకుంటున్నారు.

**LS - RS - MARTYRDOM:**

స్వాతంత్ర్య సమరయోధులు, విప్లవ వీరులు భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల వర్ధంతి (షహీద్ దివస్) సందర్భంగా ఈరోజు లోక్‌సభ, రాజ్యసభలు వారికి ఘనంగా నివాళులర్పించాయి. ఈ సందర్భంగా లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా నివాళులర్పిస్తూ... అతి పిన్న వయస్సులోనే ఈ ధీరోదాత్తులు దేశ స్వాతంత్ర్యం కోసం వీరోచితంగా పోరాడి, దేశం కోసం అత్యున్నత త్యాగం చేశారని కొనియాడారు. వారి ధైర్యం, పరాక్రమం తిరుగులేని దేశభక్తి స్వేచ్ఛాయుతమైన, బలమైన భారతదేశానికి పునాది వేసాయన్నారు. వారి వీరత్వానికి సంబంధించిన అమరగాథ దేశ యువతకు, యావత్ దేశానికి నిరంతరం స్ఫూర్తినిస్తూనే ఉంటుందని ఓం బిర్లా పేర్కొన్నారు.

**(బైట్ - ఓం బిర్లా)**

రాజ్యసభ చైర్మన్ సి.పి. రాధాకృష్ణన్ మాట్లాడుతూ... దేశం కోసం ప్రాణాలర్పించిన భగత్ సింగ్,

శివరామ్ రాజ్‌గురు, సుఖ్‌దేవ్ థాపర్‌ల స్మృత్యర్థం మార్చి 23వ తేదీన దేశం అమరవీరుల దినోత్సవాన్ని జరుపుకుంటుందని తెలిపారు. వారి అసమాన ధైర్యం, పట్టుదల అత్యున్నత త్యాగం దేశ స్వాతంత్ర్య పోరాటంలో ఒక ఉజ్వల అధ్యాయంగా నిలిచిపోయాయని... ప్రతి పౌరుడిలోనూ వారి పట్ల గాఢమైన గౌరవాన్ని, కృతజ్ఞతా భావాన్ని కలిగిస్తున్నాయని అన్నారు. వారి అమరత్వం దేశ స్వాతంత్ర్య ఉద్యమ చరిత్రలో ఒక సాధారణ ఘట్టం మాత్రమే కాదని, అది దేశ మనస్సాక్షిని మేల్కొలిపిన ఒక నిర్ణయాత్మక క్షణమని, వలస పాలనకు వ్యతిరేకంగా లక్షలాది మంది ప్రజలు ఐక్యంగా పోరాడేలా స్ఫూర్తినిచ్చిందని రాధాకృష్ణన్ పేర్కొన్నారు. ఈ అమరవీరులు ఏ రాజ్యాంగ విలువల కోసమైతే నిలబడ్డారో, ఆ విలువలను ప్రజాస్వామ్య సూత్రాలను కాపాడతామని ప్రతి ఒక్కరూ ప్రతిన బూనాలని, బలమైన, సమగ్రమైన ప్రగతి శీల భారతదేశం కోసం ఐక్యంగా కృషి చేయాలని రాజ్యసభ చైర్మన్ పిలుపునిచ్చారు.

**(బైట్ - సి. పి. రాధాకృష్ణన్)**

NSD

**LS - KERALAM FUND:**

జాతీయ విపత్తు ఉపశమన నిధి (NDMF) కింద కేరళ రాష్ట్రానికి దాదాపు 312 కోట్ల రూపాయలను మంజూరు చేసినప్పటికీ, అక్కడి రాష్ట్ర ప్రభుత్వం ఆ నిధులను వినియోగించుకోలేదని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. లోక్‌సభలో ప్రశ్నోత్తరాల సమయంలో అడిగిన అనుబంధ ప్రశ్నలకు సమాధానమిస్తూ.. సంబంధిత రాష్ట్ర ప్రభుత్వం 'వినియోగ ధృవీకరణ పత్రాలను' (యుటిలైజేషన్ సర్టిఫికేట్లు) సమర్పించినప్పుడు మాత్రమే తదుపరి విడత నిధులు విడుదలవుతాయని శ్రీమతి సీతారామన్ స్పష్టం చేశారు. కేటాయింపులు జరిగినప్పటికీ, కేరళ ప్రభుత్వం కనీసం ఆమోదించబడిన మొత్తాన్ని కూడా డ్రా చేయలేదని ఆమె పేర్కొన్నారు. మొత్తం మంజూరైన నిధులలో.. వయనాడ్‌లోని కొండచరియలు విరిగిపడే ప్రాంతాలలో ప్రమాదాల నివారణ ప్రాజెక్టుల కోసం 72 కోట్ల రూపాయలు, అలాగే తిరువనంతపురంలోని పట్టణ వరద ముప్పు నిర్వహణ కార్యక్రమం కోసం 222 కోట్ల రూపాయలకు పైగా కేటాయించినట్లు ఆర్థిక మంత్రి తెలిపారు.

**(బైట్ - నిర్మలా సీతారామన్)**

NSD

**MINES AUCTION**:

కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి ఈరోజు కీలకమైన క్రిటికల్ మినేరల్స్ బ్లాకుల 7వ విడత వేలాన్ని ప్రారంభించనున్నారు. ఈ 7వ విడతలో మైనింగ్ లీజు కాంపోజిట్ లైసెన్స్ కింద పలు రాష్ట్రాల్లో విస్తరించి ఉన్న 19 బ్లాకులను వేలం వేయనున్నారు. స్వచ్ఛమైన ఇంధనం, అత్యాధునిక సాంకేతికతలు, ఎరువులు వ్యూహాత్మక పరిశ్రమల వంటి రంగాలకు అవసరమైన విభిన్న రకాల ఖనిజాలు ఈ బ్లాకులలో ఉన్నాయి. పారదర్శకమైన రెండు దశల అసెండింగ్ ఫార్వర్డ్ వేలం ప్రక్రియ ద్వారా ఆన్‌లైన్‌లో ఈ వేలం నిర్వహించబడుతుందని గనుల మంత్రిత్వ శాఖ తెలిపింది. ఇందులో అత్యధిక శాతం ఖనిజ విలువను కోట్ చేసిన బిడ్డర్‌ను విజయవంతమైన బిడ్డర్‌గా ఎంపిక చేస్తారు. మంత్రిత్వ శాఖ ఇప్పటివరకు ఆరు విడతల వేలాలను ప్రారంభించిందని, అందులో ఇప్పటికే 46 కీలకమైన వ్యూహాత్మక ఖనిజ బ్లాకులను వేలం వేసినట్లు మంత్రిత్వ శాఖ పేర్కొంది.

NSD

**PATIL JAL JEEVAN MISSION:**

జల్ జీవన్ మిషన్ కింద దేశ వ్యాప్తంగా 16 కోట్లకు పైగా ఇళ్లకు కుళాయి ద్వారా నీటి సౌకర్యాన్ని కల్పించినట్లు కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ నేడు తెలిపారు. న్యూఢిల్లీలో జరిగిన 'ప్రపంచ జల దినోత్సవ సదస్సు - 2026' ప్రారంభ సమావేశంలో ఆయన ప్రసంగించారు. నీటి పరిరక్షణ, సుస్థిర నీటి నిర్వహణపై సలహాలు అందించడానికి, ఆలోచనలను పంచుకోవడానికి ఈ సదస్సు ఒక అద్భుతమైన వేదికగా ఉపయోగపడుతుందని మంత్రి పేర్కొన్నారు. 'నమామి గంగే' వంటి పథకాలను కొనియాడిన ఆయన, నదీ జలాలను శుద్ధి చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని పునరుద్ఘాటించారు. ప్రతి పౌరుడూ నీటిని పొదుపు చేయడం, నిల్వ చేయడం వంటి అలవాట్లను అలవర్చుకోవాలని మంత్రి విజ్ఞప్తి చేశారు.

**(బైట్ - సీఆర్ పాటిల్)**

సుస్థిర నీటి నిర్వహణకు సంబంధించి చర్చలు, ఆవిష్కరణలు పరస్పర సహకారానికి ఈ 'ప్రపంచ జల దినోత్సవ సదస్సు' ఒక జాతీయ వేదికగా పనిచేస్తుంది. సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన పరిష్కారాలను రూపొందించేందుకు విధాన నిర్ణేతలు, పరిశ్రమల అధిపతులు, విద్యావేత్తలు, స్టార్టప్‌లు, సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు (MSMEలు) యువ ఆవిష్కర్తలను ఈ సదస్సు ఒకే తాటిపైకి తీసుకువచ్చింది.

NSD

**NOMINATIONS-ASSEMBLY POLLS:**

అస్సాం, కేరళ, పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికలకు నామినేషన్ పత్రాల దాఖలు రేపు సాయంత్రంతో ముగియనుంది. ఈ రెండు రాష్ట్రాలు కేంద్రపాలిత ప్రాంతంలో వచ్చే నెల 9వ తేదీన ఒకే దశలో పోలింగ్ జరగనుంది. నామినేషన్ పత్రాల పరిశీలన మంగళవారం జరుగుతుంది. అభ్యర్థిత్వాల ఉపసంహారణకు మార్చి 26 చివరి తేదీ. తమిళనాడులో ఏప్రిల్ 23న ఒకే దశలో పోలింగ్ నిర్వహించబడుతుంది. పశ్చిమ బెంగాల్‌లో ఏప్రిల్ 23 29 తేదీల్లో రెండు దశల్లో పోలింగ్ జరగనుంది. తమిళనాడుతో పాటు పశ్చిమ బెంగాల్ మొదటి దశ అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించిన నోటిఫికేషన్ ఈనెల 30న విడుదలవుతుంది. పశ్చిమ బెంగాల్ రెండో దశ పోలింగ్ నోటిఫికేషన్ ఏప్రిల్ 2న జారీ చేయబడుతుంది. మొత్తం నాలుగు రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతానికి సంబంధించిన ఓట్ల లెక్కింపు మే 4వ తేదీన జరుగుతుంది.

NSD

## WORLD METEOROLOGICAL DAY:

నేడు ప్రపంచ వ్యాప్తంగా ప్రపంచ వాతావరణ దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు. ఈ ఏడాది "నేటి పరిశీలన, రేపటి రక్షణ" అనే నినాదంతో దీనిని నిర్వహిస్తున్నారు. 1950 మార్చి 23న 'ప్రపంచ వాతావరణ సంస్థ' ఏర్పాటుకు సంబంధించిన ఒప్పందం అమల్లోకి వచ్చిన జ్ఞాపకార్థంగా ప్రతి సంవత్సరం మార్చి 23వ తేదీన ఈ దినోత్సవాన్ని జరుపుకుంటారు. సమాజ భద్రత శ్రేయస్సు కోసం వాతావరణ, జల విజ్ఞాన సేవలు అందిస్తున్న విశేషమైన సహకారాన్ని ఈ సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా వివిధ కార్యక్రమాల ద్వారా చాటిచెబుతారు.

ప్రతి ఏటా ప్రపంచ వాతావరణ దినోత్సవం కోసం ఎంపిక చేసే అంశాలు ప్రస్తుత వాతావరణం, శీతోష్ణస్థితి లేదా నీటికి సంబంధించిన సమస్యలను ప్రతిబింబిస్తాయి. ప్రతి వాతావరణ సూచన వెనుక మిలియన్ల కొద్దీ పరిశీలనలు ఉంటాయని, వాటన్నింటినీ WMO సమన్వయం చేసే ప్రత్యేక అంతర్జాతీయ నెట్‌వర్క్‌లో విశ్లేషిస్తారని WMO సెక్రటరీ జనరల్ సెలెస్ట్ సౌలో తన సందేశంలో పేర్కొన్నారు.

NSD

**EVE IMD WEATHER**:

రాబోయే రెండు రోజుల్లో కోస్తా ఆంధ్రప్రదేశ్, మధ్య మహారాష్ట్ర, మరాఠ్వాడా ఉత్తరాఖండ్‌లలో ఉరుములు, మెరుపులతో కూడిన తుఫానులు బలమైన గాలులు వీచే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (IMD) అంచనా వేసింది. తూర్పు రాజస్థాన్, హిమాచల్ ప్రదేశ్, రాయలసీమ, ఉప హిమాలయ పశ్చిమ బెంగాల్ సిక్కింలలో కూడా ఇటువంటి పరిస్థితులు ఉండే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. రేపు కేరళ, మాహే, కొంకణ్ గోవాలలో వేడి తేమతో కూడిన వాతావరణ పరిస్థితులు ఉంటాయని వాతావరణ శాఖ అంచనా వేసింది. రాబోయే 5 రోజుల్లో మధ్య భారతదేశంలో గరిష్ట ఉష్ణోగ్రతలు క్రమంగా 3 నుండి 5 డిగ్రీల సెల్సియస్ వరకు పెరిగే అవకాశం ఉందని కూడా అంచనా వేసింది.

NSD

**GAURAV:: MADHVI DPP 23.03.2026**

**LS - RS - MARTYRDOM DAY**

Lok Sabha and Rajya Sabha today paid tributes to freedom fighters and revolutionaries Bhagat Singh, Rajguru and Sukhdev on the occasion of their Martyrdom Day. Paying homage, Lok Sabha Speaker Om Birla said that at a very young age, these brave heroes fought valiantly for the freedom of the country and made the supreme sacrifice for the nation. He said, their courage, valour, and unwavering patriotism laid the foundation of a free and strong India. Mr Birla said, the immortal saga of their bravery continues to inspire the country's youth and the entire nation.

**(Byte - Om Birla)**

Rajya Sabha Chairman C. P. Radhakrishnan said that on 23rd March 1931, the country observes Martyrdom Day in memory of Bhagat Singh,

Shivaram Rajguru, and Sukhdev Thapar, who laid down their lives for the nation. He said, their unparalleled courage, indomitable spirit, and supreme sacrifice remain a shining chapter in the country's struggle for freedom and continue to evoke deep respect and gratitude from every citizen. Mr. Radhakrishnan said their martyrdom was not merely an episode in the history of the country's freedom movement, but it was a defining moment that awakened the conscience of the nation and inspired millions to rise in unity against colonial rule. Rajya Sabha Chairman urged everyone to reaffirm their resolve to uphold the constitutional values and democratic principles for which these martyrs stood, and work unitedly for a strong, inclusive, and progressive India.

**(Byte - C. P. Radhakrishnan)**

**<><>DIPENDRA/ANUPAM/MAIL/ 1128 HRS**

**GAURAV :: MADHVI DPP 23.03.2026**

**LS - KERALAM FUND**

Union Finance Minister Nirmala Sitharaman has said that a total of around 312 crore rupees have been sanctioned to Keralam under the National Disaster Mitigation Fund, but the state government has not utilized this fund. Replying to supplemnentries during Question Hour in the Lok Sabha, Mrs Sitharaman said that the next tranche of funds would only be released when the concerned State government submitted the Utilization Certificate. She said, despite the allocation, the Keralam Government has not even drawn the approved amount. She said that out of the total sanctioned amount, 72 crore rupees are for risk mitigation projects in the landslide-affected areas of Wayanad, and over 222 crore rupees are for the urban flood risk management programme for Thiruvananthapuram.

**(BYTE - Nirmala Sitharaman)**

**<><>DIPENDRA/ANAND/ MAIL/ 1151 HRS**

**SHUKLA MP-I 23.03.2026**

**MINES AUCTION**

Union Coal and Mines Minister G. Kishan Reddy will launch the 7th Tranche of Auction of Critical and Strategic Mineral Blocks today. The 7$^{th}$ Tranche will offer 19 blocks across several States under Mining Lease and Composite Licence. These blocks comprise a diverse basket of minerals

essential for sectors such as clean energy, advanced technologies, fertilizers and strategic industries. Ministry of Mines said that auction will be conducted online through a transparent two-stage ascending forward auction process, wherein the successful bidder will be selected based on the highest percentage of value of mineral dispatched quoted. It noted that as of now the Ministry has launched six tranches of auctions, with 46 critical and strategic mineral blocks already auctioned.

**CB/PRIYA/0402**

**GAURAV DP-I 23.03.2026**

**PATIL JAL JEEVAN MISSION**

Union Minister of Jal Shakti C R Patil today said that over 16 crore homes have been provided accessibility to tap water under the Jal Jeevan Mission. The Minister said this while addressing the inaugural session of World Water Day Conclave 2026 in New Delhi. The Minister said that the Conclave will act as a platform for providing suggestions and sharing ideas on water conservation and sustainable water management. Mr Patil lauded initiatives like Namami Gange Mission and reaffirmed government's commitment of cleaning river water. The Minister further urged the citizens to adopt the practice of conserving and storing water.

**(BYTE - CR Patil - IN GNR Mail)**

The World Water Day conclave serves as a national platform for dialogue, innovation, and collaboration for sustainable water management. The conclave brought together policymakers, industry leaders, academia, startups, MSMEs, and young innovators to co-create scalable, technology-driven solutions. On the occasion, the Minister felicitated Jal Shakti Hackathon winners, recognising innovative and impactful solutions in the water sector. The event was also attended by Jal Shakti MOS V Somanna, MOS Raj Bhushan Choudhary and officials from various departments.

**<><>SAMARTH/BHANU/1138**

**SHUKLA MP-I 23.03.2026**

**NOMINATIONS-ASSEMBLY POLLS**

The filing of nomination papers for assembly elections in Assam, Keralam and Puducherry will end today. Polling in the two states and the Union Territory will be held in a single phase on 9th of next month. The scrutiny of nomination papers will be taken up tomorrow. Last date for withdrawal of candidature is 26th of March. In Tamil Nadu, voting will take place in a single phase on 23rd of April. In West Bengal, voting will be

conducted in two phases on 23rd and 29th of April. The notification for Tamil Nadu and for the first phase of Assembly polls in West Bengal will be issued on 30th of this month. Notification for the second phase of polling in West Bengal will be issued on 2nd of April. Counting of votes for all four states and the Union Territory will be held on the 4th of May. The term of 126-member Assam Assembly will end on 20th of May, while that of 140-member Keralam Assembly on 23rd of May. The 30-member Puducherry Assembly will complete its term on 15th of June. The term of the 234-member Tamil Nadu Assembly will end on 10th of May, while that of 294-member West Bengal Assembly on 7th of May.

**/ECI WEBSITE/0419**

**GAURAV DP-II 23.03.2026**

**WORLD METEOROLOGICAL DAY**

World Meteorological Day is being observed today globally. The theme for this year is "Observing today, protecting tomorrow." Every year, on 23rd of March, the World Meteorological Organization commemorates the coming into force of the Convention establishing the World Meteorological Organization (WMO) on 23rd of March in 1950. It showcases the essential contribution of Meteorological and Hydrological Services to the safety and wellbeing of society and is celebrated with activities around the world. The themes chosen for World Meteorological Day reflect topical weather, climate or water-related issues. WMO Secretary-General, Celeste Saulo, said in her message that behind each forecast there are millions of observations which are processed in the unique international network coordinated by WMO.

**CHIRAG/NET/1005 HRS**

**SWATI EP-I 22.03.2026**

**EVE IMD WEATHER**

The India Meteorological Department (IMD) has forecast thunderstorms accompanied by lightning and gusty winds over Coastal Andhra Pradesh, Madhya Maharashtra, Marathwada and Uttarakhand during the next two days. IMD said that similar conditions are likely to prevail over East Rajasthan, Himachal Pradesh, Rayalaseema, Sub Himalayan West Bengal and Sikkim. The Met Department has predicted hot

and humid weather conditions over Kerala, Mahe, Konkan and Goa tomorrow. It has also forecast a gradual rise in maximum temperatures by 3 to 5 degree celsius over Central India during the next 5 days.

<><><>**<><>SAUMYA/2004 HRS**